రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త







## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం



జాతీయ విద్యా దినోత్సవం వేడుకలకు హాజరైన గుర్నాథ్ రెడ్డి

దుద్యాల్,నవంబర్ 11, ప్రభాతవార్త: మండల పరిధిలోని చిలుముల మైల్వార్ గ్రామంలో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్.గుర్నాథ్‌రెడ్డి హాజరై, మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నదని, వాటిని ప్రతి ఒక్కరూ చక్కగా వినియోగించుకుని ముందు తరాలకు మార్గదర్శకులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ ఎంఈఓ రాంరెడ్డి, ప్రిన్సిపల్ రాఘవేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టియుటిఎఫ్ రాష్ట్ర నూతన కార్యవర్గంను రద్దు చేయాలి

### సంఘ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి జంగిటి కైలాసం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 11, ప్రభాతవార్త** టియుటిఎఫ్ రాష్ట్ర నూతన కార్యవర్గంను వెంటనే రద్దు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగ నూతన కమిటీని నియమించటం ఎంత వరకు సబబు అని టియుటిఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి జంగిటి కైలాసం ప్రశ్నించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగ ఇష్టారాజ్యంగ రాష్ట్ర నూతన కమిటీని ఏర్పాటు చేసినందున వెంటనే ఆ నూతన కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రతినిధుల సభ ఈ నెల 10, 11తేదీల్లో అదిలాబాద్‌లో రాష్ట్ర మహాసభలు జరుగుతున్నట్లు, అయితే జిల్లాల సభ్యత్వాల మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రతినిధుల జాబితా విడుదల చేసి ప్రతినిధుల సభ ఆమోదం పొందిన తరువాత ఎన్ని కల కమిటీకి అందజేయాల్సి ఉందని, ఇవేమి చేయకుండా కొందరు కమిటీ జాబితాను వ్యతిరేకిం చినప్పటికీ అప్రజాస్వామికంగ రాష్ట్ర కమిటీ ఎన్నికను ప్రకటించటం దారుణమని వెంటనే నూతన కమిటిని రద్దు చేయాలని కైలాసం డిమాండ్ చేశారు. వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్‌రావు, రమేశ్ పాల్గొన్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

### ప్రజావాణికి 67 ఫిర్యాదులు : కలెక్టర్



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 11 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు అందజేసిన అర్జీలను కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ వివరాలను ఆన్‌లైన్‌లో పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 67 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. హయాత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న అజయ్ అనే విద్యార్థి ప్రమాదవశాత్తు పాఠశాల గేట్ పడి మరణించినందున విద్యార్థి కుటుంబానికి రూ.5లక్షలు పరిహారం చెక్కును జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### వికారాబాద్ కలెక్టరేట్‌లో..



ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)సుధీర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి 125 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం లో 125 అర్జీలకు గాను డీఆర్‌డీఏ శాఖ, ఇతర శాఖలకు సంబంధించినవి వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులకు పంపి సమస్య పరిష్కారమయ్యే లా చూస్తామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ శ్రీనివాస్. ఆర్డీఓ వాసుచంద్ర, డిపిఓ జయసుధ, ఏవో ఫరీన ఖాతుమ్, డిప్యూటీ తహసీల్దార్ దీపక్ జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

### శాసనమండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి

**వికారాబాద్,నవంబర్ 11, ప్రభాతవార్త:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని శివారెడ్డిపేట్(అనంతగిరిపల్లి) సాంఘిక సంక్షేమ గురుకుల బాలల పాఠశాల/కళాశాల ఆవరణలో 10వ జోనల్ స్థాయి అండర్ 14, 17, 19 బాలుర క్రీడా పోటీలను శాసనమండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ముందుగా వివిధ పాఠశాలల విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ ద్వారా అతిథులకు స్వాగతం పలికారు. క్రీడా పోటీల్లో రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల నుంచి చిలుకూరు, మొయినాబాద్, హయత్ నగర్, ఇబ్రహీంపట్నం, గౌలుదొడ్డి, కందుకూర్, కొడంగల్, కొందుర్గు, పరిగి, శంషాబాద్, పెద్దముల్, శివారెడ్డిపేట్ నుంచి 12 పాఠశాలకు సంబంధించిన 971 మంది విద్యార్థులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. క్రీడలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. క్రీడల్లో గెలుపు, ఓటములను సర్వ సాధారణంగా భావించి ప్రతిభను ఇంకా మెరుగుపరుచుకునే విధంగా క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థుల్లో వారి ప్రతిభను గుర్తించి ఆసక్తి ఉన్న రంగాల్లో మంచి శిక్షణ అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో క్రీడల్లో పోటీపడే విధంగా విద్యార్థులను సిద్ధం చేయాలని ఆయన కోరారు. క్రీడల్లో రాణించినట్లయితే ఉద్యోగాల్లో కూడా ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక ధృఢత్వంతో పాటు మానసికంగా బలపడతారని ఆయన తెలిపారు. కళాశాల ఆవరణలో వాలీబాల్ క్రీడను ప్రజా ప్రతినిధులతో కలిసి శాసనమండలి చీఫ్‌విప్ పట్నం మహేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని బిటిఎస్ కాలనీలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్, సాంఘిక సంక్షేమ గురుకుల బాలల పాఠశాల/కళాశాల విద్యా సంస్థల జోనల్ ఆఫీసర్ నిర్మల, ఆర్డిఓ వాసుచంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న పట్నం మహేందర్‌రెడ్డి



ఖోఖో పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు



అధికారులపై దాడి చేస్తున్న ప్రజలు

## అధికారులపై ఫార్మా రైతుల దాడి పరిస్థితి ఉద్రిక్తం

**దుద్యాల్,నవంబర్ 11, ప్రభాతవార్త:** దుద్యాల మండలంలో ఏర్పాటు చేయనున్న ఫార్మా కంపెనీలో భూములు కోల్పోతున్న రైతులు, ప్రజల అభిప్రాయాలను సేకరించుటకు భారీ పోలీసు బందోబస్తు మధ్య దుద్యాల సరిహద్దులో అధికారులు ఏర్పాట్లు చేశారు. రెవె న్యూ గ్రామం లగచర్లలో సాటింపు వేయించి భూములు కోల్పోతున్న రైతులు అక్కడకు రావాలని అధికారులు కోరారు. గ్రామస్తులు ఫార్మా బాధిత గ్రామాలలో కాకుండా దుద్యాల సరిహద్దులలో ప్రజాభిప్రాయ సేకరణకు ఏర్పాట్లు చేయడం ఏంటని ఆగ్రహించారు. అధికారులు దుద్యాల రెవె న్యాలో సమావేశం ఏర్పాటు చేసి రైతుల ం అక్కడకే రమ్మనడం సమంజసం కాదని ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకూడదని లగచర్ల గ్రామంలో అందరూ ఒకే చోట గుడి దగ్గర గుమికూడారు. అక్కడే టెంట్లు వేసి వంట వార్పు చేయాలని ఏర్పాట్లు చేశారు. అవసరమైతే ఆధికారులు తమ గ్రామానికే వచ్చి అభిప్రాయాల ం సేకరించాలన్నారు. స్పందించిన కలెక్టర్ ప్రతిక్ జైన్ అధికారులతో కలిసి లగచర్ల గ్రామానికి వెళ్లారు. గ్రామంలో అభిప్రాయ సేకరణకు వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్, అడిషనల్ కలెక్టర్ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమశంకర్ ప్రసాద్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, దుద్యాల్ ఎమ్మార్వో కిషన్ నాయక్, కొడంగల్ ఎమ్మార్వో విజయ్, డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి లపై రైతులు, ప్రజలు రాళ్లు, కర్రలతో దాడి చేశారు. ఫార్మా కంపెనీ ఏర్పాటు వల్ల భూములు కోల్పోతున్న రైతులు సంయమనం కోల్పోయి విచక్షణ రహితంగా దాడి చేసారు. దాడిలో కడ ఆఫీసర్ వెంకట్ రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. రాళ్లు, కర్రల దాడిలో అధికారుల పలు వాహనాలు ధ్వంసం అయ్యాయి.

వికారాబాద్ జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లపై మహిళలు చేయి చేసుకున్నారు. దుద్యాల సరిహద్దులో బందోబస్తుకు భారీ సంఖ్యలో పోలీసులు బలగాల ం, బెటాలియన్ ం సమకూర్చిన దాడి జరిగిన ప్రదేశంలో బందోబస్తు లేకపోవ డం గమనార్హం.



దాడిలో ధ్వంసం అయిన వాహనాలు

## నిత్య విద్యార్థి గానే విద్యభ్యసించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** చదువుకునే క్రమంలో నిత్య విద్యార్థి గానే విద్య భ్యసించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ తెలిపారు. మౌలానా అబ్దుల్ కలాం 135వ జన్మ దినాన్ని పురస్కరించుకొని వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం మైనార్టీల ప్రజల సంక్షేమతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు పెద్దపీట వేస్తుంది అన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో దారిద్ర్యరేఖకు దిగువనున్న వారి కుటుంబాల పిల్లలు విద్యను అభ్యసిస్తారని, ఇటువంటి వారిపై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యను అందించాలని ఆయన తెలిపారు. చదువు విషయాల్లో ప్రతి ఒక్కరు నిత్య విద్యార్థి గానే మసలుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థినీలు వచ్చిన అవకాశాల్ని సద్వినియోగం చేసుకొని, చదువు పట్ల మరింత శ్రద్ధతో ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థినిలు ఉన్నత చదువులను అభ్యసించి ఉన్నత స్థాయి అధికారులు రాణించి ప్రజలకు సేవ చేయాలని కలెక్టర్ సూచించారు. మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ స్వాతంత్ర సమరయోధుడే కాకుండా మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా ఎన్నో సేవలను అందించారని ఆయన తెలిపారు. విద్యార్థినిలు మంచి విద్యతోపాటు సామాజిక ధృక్పథం కలిగి ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్తీనీలకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందించి వారిని అభినందించారు.

ఈ కార్యక్రమంలో అదన పు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్ పర్సన్ మం జుల రమేష్, ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపల్ మహబూబ్ ఫాతిమా, మైనార్టీ నాయకులు మహ్మద్ హాఫీజ్, ఏజాజ్ ఆరిఫుద్దీన్ తదితరులు ఉన్నారు.



ఉత్తమ ఫలితాలు సాదించిన విద్యార్థినులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న కలెక్టర్

## దేవాలయ పున:ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (నవంబరు 11) :** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫరూఖ్‌నగర్‌లో శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయ పున:నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, సీనియర్ జర్నలిస్టు కేపీ, కస్తూరి రంగనాథ్ తదితరులను కమిటీ నిర్వాహకులు ఆహ్వానించారు. ఎంతో చారిత్రకమైన ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో అందరు భాగస్వాముయ్యలు కావాలని నిర్వాహకులు పిల్లి శేఖర్, కుడుముల శివ, చెర్క శివ, వీరేశం, లక్ష్మీనర్సింహ్మా, యాదిరెడ్డి, మల్లేష్ తదితరులు ఆలయానికి సంబంధించిన కరపత్రాలను ఇచ్చి ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 11 :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూఖ్‌నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామంలో ఫరూఖ్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని షాద్‌నగర్ శాసనసభ్యులు, ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. రైతులు దళారులను విశ్వసించకూడదని, నేరుగా ప్రభుత్వానికి ధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రైతుకు ప్రభుత్వం ద్వారా మద్దతు ధర లభిస్తుందని తెలిపారు.

వ్యవసాయ మార్కెట్ యార్డులో మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రైతుల కోసం ఏర్పాటు చేసిన అన్న వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కోఆపరేటివ్ ఆఫీసర్ సుధాకర్, అగ్రికల్చర్ ఏడీ రాజారత్నం, కొందుర్గు వ్యవసాయ ప్రాథమిక సహ కార సంఘం చైర్మన్ బక్కన్న యాదవ్, వైస్ చైర్మన్ పాండు రంగారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, కొంకళ్ల చెన్నయ్య, బాబు నా యక్, కాంగ్రెస్ నాయకులు బాబర్ అలీఖాన్, శ్రీకాంత్ రెడ్డి, అగ్గనూరు బస్వం, సాదిక్, ఇబ్రహీం, బాల్‌రాజ్ గౌడ్, ఖదీర్, ముబారక్ అలీ, ప్రకాష్ గుప్త, చె న్నారెడ్డి, పెంటయ్య, మల్లప్ప, కొత్ర రాజు, వెంకటేష్, జగదీష్, శ్రీకాంత్, శ్రీనాథ్, శ్రీను, గోవర్ధన్ రెడ్డి, సరాపు మల్లేష్, వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా ఉండని గ్రామాలు

**శంషాబాద్, నవంబర్ 11. ప్రభాతవార్త** మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు నిర్వహణ కోసం నిర్వహణ కోసం పెద్ద షాపూర్ పీడర్ పరిధిలోని వివిధ ప్రాంతాలలో విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని శంషాబాద్ ఏ డి ఈ శ్రీనివాసులు. ఏఈ సురేష్ రెడ్డి తెలిపారు. ముచింతల్ ,స్వర్ణభారత్ ట్రస్ట్.,జీమ్స్ హాస్పిటల్. గ్రామాలు,జే బి ఎమ్ గార్డెన్స్ ,మదనపల్లి పాత తండా ,మేకలబండ తండా గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## ఆమనగల్లు డివిజన్ కేంద్రంతో సమస్యలకు చెక్



డివిజన్ కార్యాలయాల కోసం వేచి చూస్తున్న ఆమనగల్లు

**ఐదు మండలాలకు తీరనున్న ఇబ్బందులు**
**ప్రభుత్వానికి ప్రతిపాదించిన ఎమ్మెల్యే**
**మోక్షం కోసం ఎదురుచూపులు**

**ఆమనగల్లు, నవంబర్11, ప్రభాతవార్త:** ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల ప్రజలు రవాణశాఖ, సబ్ రిజిస్టార్, ఎస్టీఓ సేవలు పొందేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డివిజన్ కార్యాలయ సేవలు పొందాలంటే దాదాపు 60-నుండి 90 కిలో మీటర్ల సుదూర ప్రయాణాలు సాగించవలసి వస్తుంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుండి విడిపోయి రంగారెడ్డి జిల్లాలో విలీనం అయిన తరువాత ఈనాలుగు మండలాలకు డివిజన్ కార్యాలయ సేవలకు నానా అవస్థలు ఎదురవుతున్నాయి. పాలమూరు జిల్లాలో ఉన్నప్పుడు సమీపంలో ఉన్న కల్వకుర్తి నియోజకవర్గంలో రవాణాశాఖ, రిజిస్ట్రేషన్, ఎస్టీఓ సేవలు సమీపంలోని కల్వకుర్తి పట్టణంలో ఉండేది. నాలుగు మండలాలకు కల్వకుర్తి చేరువగా ఉండడంతో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని పనులు చక్కబెట్టుకుని సకాలంలో గమ్యం చేరేవారు. కాగా ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల మండలాలు రంగారెడ్డి జిల్లాలో కలిసిన తరువాత ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల మండలాల ప్రజలు రవాణాశాఖ సేవలను షాద్‌నగర్, మణికొండ ప్రాంతాలకు, ఇళ్ళ స్థలాలకు మహేశ్వరం పట్టణాలకు వెళ్ళవలసి వస్తుంది. అలాగే మాడ్గుల మండల ప్రజలు రవాణాశాఖ సేవలు మన్నెగూడ, ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్‌లకు ఇబ్రహీంపట్నం పట్టణాలపై ఆధారపడవలసి వస్తుంది. ఈసేవలు పొందాలంటే 50 కిలో మీటర్ల నుండి 90 కిలో మీటర్ల సుదూర ప్రయాణం సాగించవలసి వస్తుంది. దీంతో మహిళలు, వృద్దులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**షాద్‌నగర్‌కు ...**

నాన్ కమర్షియల్ వాహనాలు (ఓన్‌ప్లేట్ ) ద్విచక్రవాహనాల రిజిస్ట్రేషన్, లైసెన్స్ వంటి సేవలను పొందేందుకు షాద్‌నగర్ పట్టణ సమీపంలోని ఎంవీఐ కార్యాలయానికి వెళ్ళవలసి వస్తుంది. ఇది 50 నుండి 70 కిలో మీటర్ల దూరం ప్రయాణం సాగించవలసి వస్తుంది. ఇంత దూరంలో సేవలు పొందాలంటే ఎంతో ప్రయాస పడవలసి వస్తుంది.

**మనికొండకు....**

కమర్షియల్ వాహనాలు రిజిస్ట్రేషన్‌లు (జీవనోపాధి ఇచ్చే వాహనాలు)పొందలంటే దాదాపు 100 కిలో మీటర్ల దూరంలోని మనికొండ ప్రాంతంలోని ఆర్టీఐ కార్యాలయానికి చేరుకోవలసి వస్తుంది. లైసెన్సులో మార్పులు చేసుకోవాలన్నా, వాహనాల అమ్మకాలు, కొనుగోలు వ్యవహారాలు రిజిస్ట్రేషన్‌లు పొందాలంటే హైదరాబాద్ నగర సమీపంలోని మనికొండ ప్రాంతానికి వెళ్ళవలసి వస్తుంది.

**మహేశ్వరంకు....**

ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ సేవలు పొందాంటే దాదాపు 70 కిలో మీటర్ల దూరంలోని మహేశ్వరం పట్టణంలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్ళవలసి వస్తుంది. ఆప్రాంతానికి వెళ్ళడానికి రెండు బస్సులు మారవలసి వస్తుంది. లేదంటే ప్రత్యేక వాహనాలపై ఆధారపడవలసి వస్తుంది. కాగా ఆమనగల్లులో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ ఏర్పాటుకు డీఆర్‌ఓ సుముఖంగా ఉన్నట్లు సమాచారం. డిమాండ్ నేపథ్యంలో డీఆర్‌ఓ ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి మండలాల నుండి జరుగుతున్న రిజిస్ట్రేషన్‌ల సంఖ్య, ప్రభుత్వానికి అందుతున్న ఆదాయ వివరాలపై ఆరా తీసి చూడగా, కార్యాలయ ఏర్పాటుకు కావలసిన ఆదాయం కూడా అనువుగా ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. దీంతో ఆమనగల్లులో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుకు పాలకులు ప్రత్యేక చొరవ చూపితే త్వరలోనే నాలుగు మండలాల ప్రజల కలలు సాకారం అయ్యే అవకాశం ఉంటుందంటున్నారు.

**ఆమనగల్లులో డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి**

నాల్గు మండలాలకు ముఖ్య కేంద్రంగా ఉన్న ఆమనగల్లు మండల కేంద్రంలో డివిజన్ కార్యాలయ ఆవశ్యకత ఎంతైన ఉందని పలువురులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని 7 మండలాల్లో ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాలు ఆమనగల్లు పూర్వ సమితి పరిధిలోకి వస్తాయి. నాల్గు మండలాల మారుమూల గ్రామాలకు సైతం ఆమనగల్లు కేంద్రం సమీప ప్రాంతంగా అందుబాటులో ఉంటుంది. దీంతో ఆమనగల్లు మండల కేంద్రంలో రవాణాశాఖ, సబ్‌రిజిస్ట్రేషన్, ఎస్టీఓ వంటి డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందంటున్నారు. ఇది నాలుగు మండలాలకు ప్రయోజనకరంగా ఉంటాయి. కాగా ఆమనగల్లు పట్టణంలోని డివిజన్ కార్యాలయాల ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని ఇప్పటికే ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఇప్పటికే సంబంధిత మంత్రిని కలిసి ప్రతిపాదనలు అందజేశారు. మంజూరు చేయాలని ఆయన ఇప్పటికే ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురాగా, అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తుంది.

## క్యాలెండర్‌లో మే 1న సెలవు ప్రకటించాలి

**మహేశ్వరం, నవంబర్ 11 ప్రభాతవార్త :** రేవంత్ రెడ్డి మేడే 1న సెలవు దినాన్ని ప్రకటించకుండా మోసం చేయడం దుర్మార్గమైన చర్య అని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.దత్తు అన్నారు. ప్రపంచంలో కార్మికులు రోజుకు 18 నుండి 20 గంటలు పనిచేస్తూ ఎన్నో ఏండ్లుగా 8 గంటల పనిదినం అమలు చేయాలని పోరాటాలు, ఉద్యమాలు చేసిన అనంతరం యజమాన్యాలు 8 గంటల పని ని అంగీకరించక యధావిధిగా 18 నుండి 20 గంటలు పనిచేయాల్సిందేనని కార్మికవర్గంపై నిరంకుశమైన దాడులను తిప్పికొట్టిన రోజు మే 1, 1886 అని అన్నారు. వేలాది కార్మికులను చూసిన యజమాన్యాలు కార్మికులపై విచక్షణారహితంగా దాడులు జరుపటమే కాకుండా, పోలీసుల కాల్పులు జరిపే 8 మంది కార్మికులను పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా మే 1వ తేదిన సెలవు ప్రకటిస్తుంటే, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మొదటి సంవత్సర పాలనలో మొట్టమొదటిసారి మే 1, మేడే కార్మికుల సెలవు దినం క్యాలెండర్‌లో మే 1న మేడే దినంకు చోటు దక్కకపోవడం ప్రభుత్వ హేయమైన చర్య అని ఆయన ఖండించారు.



ముఖ్యమంత్రి వెంటనే క్యాలెండర్‌లో మే 1న సెలవు ప్రకటించాలని, ప్రకటించకుంటే రాష్ట్రంలోని అన్ని కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున పోరాటాలు, ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

**ఘట్‌కేసర్, నవంబర్ 11, ప్రభాతవార్త:** అనుమానాస్పదస్థితిలో ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్ గీతామందిర్ పక్కన ఉన్న ఇంట్లో కనుకూర్తి సుబాష్ (23) ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి ఘట్‌కేసర్ సామాజిక ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందాడని నిర్ధారించారు. ఈమేరకు అనుమానాస్పదస్థితి మృతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఎస్ఐ శేఖర్ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, నవంబర్ 11, ప్రభాతవార్త:** విద్యుత్ పనుల నిర్వహణ కారణంగా మంగళవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.బలరాం తెలిపారు. సింగాపూర్ టౌన్‌షిప్ 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని 11 కెవి ఆర్‌జికె ఫీడర్ పరిధిలో డిటిఆర్, చెట్ల కొమ్మల తొలగింపు పనులు జరుగుతుండటంతో ఉదయం 11 గంటల నుంచి సాయంత్ర ం 4 గంటల వరకు పలుచోట్ల కరెంట్ ఉండదని ఆయన తెలిపారు. ఫకీర్‌టెక్యా, లింగాపూర్, ఘణాపూర్, ఇందిరానగర్, ఎమరాల్డ్‌హైట్స్, అవని వెంచర్, ఆర్‌జికె సముదాయం, ఆర్ఎన్ఆర్ హైట్స్, మయూరి డవలపర్స్, సాయినగర్, సూర్యనగర్‌లలో కరెంట్ ఉండదని వినియోగదారులు గమనించి తమకు సహకరించాలని ఏఈ కోరారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**ఘట్‌కేసర్, నవంబర్ 11, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ప్రైవేటు ఆసుపత్రిల్లో చికిత్సచేయించుకున్న పేదలకు ఆర్థికసాయం అందుతుందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌కు చెందిన రాచకట్ల వరలక్ష్మి అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకోగా బిల్లు చెల్లించడానికి ఇబ్బందులు పడగా సీఎం సహాయనిధి పథకానికి ధరఖాస్తు చేసుకుంది. ఈమేరకు సీఎం ఆర్ఎఫ్ ద్వారా రూ.22,000లు మంజూరు కావడంతో ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా వెంకటేశ్‌కు అందజేశారు. మాజీ ఎంపిటిసి మంకం రవి, సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డిలు ఉన్నారు.

## టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా పోకల సతీష్ నియామకం

వికారాబాద్ రూరల్, నవంబర్ 11, ప్రభాతవార్త: బిఎస్ఎన్ఎల్ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా నామినేటెడ్ అయిన పోకల సతీష్ కు వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు మాధవరెడ్డి సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సుదీర్ఘ కాలంగా పార్టీకి విధేయుడుగా ఉంటూ సేవలందిస్తున్నటువంటి సీనియర్ నాయకునికి ఇట్టి బాధ్యతను కట్టబెట్టడం ఎంతో గర్వకారణం, శుభ పరిణామమని తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ పోకల సతీష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో నామినేట్ చేసిన చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డికి, సహకరించిన పార్టీ నాయకులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలపారు. త ం చేపట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, ఈ ప్రాంత ప్రజల ప్రయోజనాల కోసం ఎప్పటికప్పుడు తన పరిధిలో సలహాలు సూచనలు భారత ప్రభుత్వానికి తెలియజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, కార్యదర్శి బూస శ్రీకాంత్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు చరణ్ రెడ్డి, యువ నాయకులు సాయి, బంటారం మండల అధ్యక్షుడు మహేష్ వెంకట్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్

**పరిగి రూరల్, నవంబర్ 11, ప్రభాతవార్త:** పరిగి పట్టణ కేంద్రంలోని మినీ క్రికెట్ గ్రౌండ్ లో జూనియర్ అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్ ు టాస్ వేసి పరిగి పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ కౌన్సిలర్స్ ఎర్రగడ్డ పల్లి కృష్ణ, తంగేడి పల్లి వెంకటేష్, పీఈటి ఖాజా, ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం పట్టణ, వివిధ గ్రామాల క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలోని మధ్యాహ్న భోజనవంటకాల పరిశీలప

**పరిగి రూరల్, నవంబర్ 11, ప్రభాతవార్త:** పరిగి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల నెంబర్ వన్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల మధ్యాహ్న భోజన వంటకాలను పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ సోమవారం పరిశీలించారు. ముకుంద అశోక్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ ఎంపీడీవో కౌన్సిలర్స్ ఎర్రగడ్డ పల్లి కృష్ణ తంగడిపల్లి వెంకటేష్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు

**పెద్దేముల్, నవంబరు 11, ప్రభాతవార్త:** అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని పెద్దేముల్ ఎస్ఐ గిరి హెచ్చరించారు. ఎస్ఐ గిరితెలిపిన వివరాల ప్రకారం..పెద్దేముల్ మండలం మన్‌సాన్‌పల్లి గ్రామ శివారులో అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారనే సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్ళి చూడగా గోపాల్ నాయక్‌కు చెందిన ట్రాక్టర్ నెంబర్ ఏపి07డిఈ 5430,మెగావత్ రమేష్‌కు చెందిన టిఎస్34టిఏ 8583 గల ట్రాక్టర్లకు ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తుడంతో వాటిని పట్టుకొని కేసునమోదు చేయడమైనదని అన్నారు. తగు చర్యకోసం ట్రాక్టర్లను తహసిల్దార్‌కు అప్పగించనైనదని తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## శతకోటి జపయజ్ఞ పరిసమాప్తి ఉత్సవాలు

**నర్సాపూర్, నవంబరు 11, ప్రభాతవార్త:** ఈ నెల 12వ తేదీ నుండి నర్సాపూర్ మండలం రుస్తుంపేట గ్రామంలోగల ఆత్మానందాశ్రమంలో చాతుర్మాస్య శ్రీరామతారక మహామంత్ర శతకోటి జపయజ్ఞ పరిసమాప్తి ఉత్సవాలు నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఆత్మానందాశ్రమ పీఠాధిపతి రాజయోగి వెంకట స్వామిజీ తెలిపారు. ఉత్సవాలకు శ్రీవిరూపాక్షవిద్యారణ మహాసంస్థానాధీశ్వరులు జగద్గురు శంకరాచార్యులు, హంపి పీఠాధిపతి శ్రీవిద్యారణ్యభారతీ మహా స్వామిజీ. తోగుట శ్రీగురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీమాదవానంద సరస్వతిస్వామి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ చాతుర్మాస్య ఉత్సవాలు ఈ నెల 12న సుప్రభాతసేవ, గణపతిపూజ, గురుపూజ,గోపూజ, శ్రీలక్ష్మీనర్సింహ స్వామికి అభిషేకం, పుణ్యావాచనమ్, అఖండ దీపస్థాపన, దేవాతాహ్వానం, అగ్ని ప్రతిష్ట, శ్రీరామామూల మంత్ర మహాయాగం, రాజోపచార పూజ, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, 13న సుప్రభాత సేవ, గణపతి పూజ, గురుపూజ,గోపూజ, శ్రీరామామూల మంత్ర మహాయాగం, రాజోపచార పూజ, తీర్థ ప్రసాద వితరణ, 14న సుప్రభాత సేవ, గణపతి పూజ, గురుపూజ, గోపూజ, శ్రీరామామూల మంత్ర మహాయాగం,స్థాపిత దేవతాహావనం, శ్రీసీతా రామ కళ్యాణం, బలిప్రధానం, పూర్ణాహుతి, మహాదాశీర్వచనమ్, రుత్వీక సన్మానం, తీర్థ ప్రసాద వితరణ, ఈ నెల 15 న సుప్రభాతసేవ, లక్ష పుష్పార్చన, తులసీ కళ్యాణం, సాయంత్రం లక్షదీపోత్సవం వంటి కార్యక్రమా లుంటాయని తెలిపారు.

## నిర్వాసితులకు పరిహారం వెంటనే చెల్లించాలి

**గజ్వేల్ టౌన్, నవంబరు 11 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన నిర్వాసితులకు రావాల్సిన పరిహారం వెంటనే చెల్లించాలని సిపిఐ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సజ్జని కుమారి డిమాండ్ చేశారు. సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వాసితుల సమస్యలను కలెక్టర్‌కు తెలియజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లన్న సాగర్ నిర్వాసితులను ఆర్అండ్ఆర్ కాలనీకి తరలించి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా వారికి అందాల్సిన పరిహారం ఇంకా అందలేదన్నారు. నిర్వాసితులకు అందాల్సిన పరిహారం అందకపోతే కలెక్టరేట్ ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు..

## కలెక్టరేట్‌లో పనిచేస్తున్న ఉద్యోగి
# సురేశ్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం

**జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, కలెక్టరేట్ ఎఒ రాంమోహన్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 11, ప్రభాతవార్త** : మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సురేశ్ మృతిపట్ల జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టరేట్ ఎఒ రాంమోహన్, పలువురు అధికారులు, సిబ్బంది ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో మత్స్యశాఖలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి సురేశ్ మృతిచెందటంతో ఆయన చిత్రపటంకు పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సంతాపంను వ్యక్తం చేశారు. ఆయనఆకస్మాత్తుగా మృతిచెందటంతో పలువురు కలతచెందారు. సురేశ్ మృతిపట్ల అధికారులు, సిబ్బంది అందరు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగ కలెక్టరేట్ ఎఒ రాంమోహన్ మాట్లాడుతూ సురేశ్ విధి నిర్వాహణలో మంచి పేరు ఉందని, వృత్తిపట్ల మంచి పేరు సంపాదించారని అన్నారు. ఉద్యోగులు ఎవరైనా వ్యక్తిగత ఇబ్బందులు ఎన్ని ఉన్నా ఉద్యోగంలో ఒత్తిడి ఉన్నా ఎవరికివారు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ఎప్పటికపుడు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన ఉద్యోగులకు సూచించారు. ఈ



సంతాపం వ్యక్తం చేసిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, కలెక్టరేట్ ఎఒ రాంమోహన్, అధికారులు,సిబ్బంది తదితరులు

కార్యక్రమంలో పలువురు కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, జిల్లా మత్స్యశాఖ అధికారులు, సిబ్బందితో పాటు డిఎం సివిల్ సప్లయి ఎస్ఎల్ సుగుణబాయి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు దాతల సహకారం

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**10 లక్షల 14 వేల 333 రూపాయల చెక్కులు అందజేత**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 11** : షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి పెద్ద మనసుతో ముందుకు వస్తున్న దాతలు అందరికీ నా వందనం అంటూ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. సోమవారం షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు దండు బ్రదర్స్ దండు వాసు, దండు శరత్‌బాబులు తన తండ్రి జ్ఞాపకార్థం ఐదు లక్షల రూపాయల చెక్కును షాద నగర్ హయ్యర్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ సొసైటీకి అందజేశారు. అదేవిధంగా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ రూ.2 లక్షల 22 వేల 222 ల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అదేవిధంగా బీజేపీ నేత చెంది మహేందర్ రెడ్డి 1 లక్ష 11 వేలు, కాంగ్రెస్ మైనార్టీ నేత ఇబ్రహీం 1,16,000 వేలు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, సీనియర్ నేత వెలిజర్ల నర్సింహ్మా రెడ్డి రూ.75 వేల చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా సొసైటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ దాతల సహకారంతో కళాశాల భవన నిర్మాణాన్ని అతి త్వరలో పూర్తిచేస్తామని, ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. మంచి విద్యను అందించేందుకు ఎన్ని కష్టాలు ఎదురొచ్చినా సహిస్తానని పేర్కొన్నారు.

దాతలు ఇచ్చిన ప్రతి రూపాయికి లెక్క ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ప్రముఖవ్యాపారి దండువాసు మాట్లాడుతూ కళాశాలలో తనతో పాటు చదువుకున్న తోటి విద్యార్థి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శిథిలమైన కళాశాల భవనాన్ని కట్టించడం గొప్ప విషయమని, అందుకే తాను కూడా తనవంతు ఆర్థిక సహాయం చేస్తున్నానని అన్నారు. సయ్యద్ సాదిక్ మాట్లాడుతూ 34 ఏళ్ల



చందాదారులకు రశీదులు అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కిందట ఇదే కళాశాలలో తాను కూడా చదువుకున్నానని, వీర్లపల్లి శంకర్ ఈ నిర్ణయం తీసుకోవడం అద్భుతమన్నారు. ప్రముఖ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యకు ప్రాణం పోస్తున్న వీర్లపల్లి శంకర్ పేరు చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని, పార్టీలకు అతీతంగా తనవంతు సహాయం కూడా చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సీనియర్ నేత నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి స్వార్థం లేకుండా నిరుపేదల విద్య కోసం కృషిచేస్తున్న ఎమ్మెల్యే శంకర్ అందరి మనసులు గెలుచుకున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూరు బస్వం, ముబారక్ అలీఖాన్, ఽ.కె.కృష్ణ, లింగారెడ్డిగూడెం అశోక్, అక్రమ్, పాల్గొన్నారు.

# జాతీయ విద్యా విధానం అమలు చేసిన ఘనత ఆజాద్ దే

**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 11 :** భారతరత్న, కేంద్ర తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 11 ఏళ్ల పాటు విద్యాశాఖ మంత్రిగా ఎనలేని సేవలు అందించి, జాతీయ విద్యా విధానం అమలు చేశారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 136వ జయంతిని మైనార్టీ నేతల ఆధ్వర్యంలో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్ ముఖ్య అతిథిగా హాజరై మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రతియేటా మైనార్టీ సోదరులు మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ సేవలను గుర్తుచేసుకొని ఆయన పేరిట సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం గొప్పవిషయమన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఈవో మనోహర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, పీసీసీ సభ్యుడు మహ్మద్ అలీఖాన్ బాబర్, కౌన్సిలర్ సర్వర్ పాష, మున్సిఫ్, జర్నలిస్టు మన్సూర్ అలీ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్




ఆజాద్ జయంతి సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

మసూద్ ఖాన్, అంజద్ గోరి, లాయిఖ్, మహ్మద్ మహమూద్, సయ్యద్, అష్రఫ్, హఫీజ్, అసదుల్లా ఖాన్, ఫిరోజ్, అలీం, షకీబ్, ఆసిఫ్ అలీఖాన్, కాంగ్రెస్ నాయకులు చెన్నయ్య, శ్రీకాంత్ రెడ్డి, సయ్యద్ ఖదీర్, ఇశాఖ్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయరహదారి పనులు ప్రారంభించకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం

**సమావేశంలో రాష్ట్ర బిసి కమీషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ హెచ్చరిక**

**పూడూరు, నవంబర్ 11,ప్రభాతవార్త :** పదిహేను రోజుల్లో జతీయరహదారి నిర్మాణపు పనులు ప్రారంభించకుంటే పార్టీలకు అతీతంగా ఉధ్యమాన్ని తీవ్రతరం చేస్తామని రాష్ట్ర బిసి కమీషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్ హెచ్చరించారు.సోమవారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ జిల్లా పరిషత్తు అతిథి గృహంలో మన్నెగూడ నుండి టప్పా చౌరస్తా వరకు జాతీయ రహదారి సాధనసమితీ అద్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాకు గత మూడు సంవత్సరాల క్రింద మన్నెగూడ నుండి టప్పా చౌరస్తా వరకు నాల్గులైన్ల రోడ్డును మంజూరి చేసి కేంద్రమంత్రి నితిన్ గడ్కరి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు.అయితే ఇట్టి పనులను మేగా కృష్ణారెడ్డికి అప్పగించగా నేటి వరకు ప్రారంభించకపోవడం శోచనాయమన్నారు.గత మూడు సంవత్సరాలుగా కేంద్రం,సంవత్సర కాలంగా రాష్ట్రప్రభుత్వం నిర్లక్షధోరణితో వ్యవహరించడం వల్ల ఈ రహదారిపై 350 రోడ్డు ప్రమాదాలు జరుగ్గా 50మందికి పైగా మృతిచెందారని ఆవేధనవ్యక్తం చేశారు.వాహనాల రద్దీని తగ్గించాలంటే రోడ్డు నిర్మాణపు పనులను వెంటనే ప్రారంభించాలని,లేని పక్షంలో పార్టీలకు అతీతంగా ఉధ్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ




పూడూరు మండలం మన్నెగూడలో నినాదాలు చేస్తున్న జాతీయ రహదారి సాధన సంఘం నాయకులు తదితరులు

ఎంపిపి పూడుగుర్తి మల్లేశం,జిల్లా జెఎసి మాజీ చైర్మన్ శ్రీనివాస్,మాజీ సర్పంచ్‌లు వినోద్‌గౌడ్,రామస్వామి,వివిధ పార్టీల మండలనాయకులు టిరాజేందర్,జాహెద్,దయానంద్‌గౌడ్,శేఖర్,రవి,ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# కుల గణనపై తప్పుడు ప్రచారం చేస్తే సహించేదిలేదు

**గజ్వేల్, నవంబరు 11 (ప్రభాతవార్త):**

కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనపై బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తప్పుడు ప్రచా రం చేస్తూ ప్రజలలో అపోహలు నింపుతున్నారని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేం దర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, మైనార్టీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ సమీర్ పేర్కొ న్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో వారు మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన కార్యక్రమం గురించి తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాద న్నారు.

గతంలో రాహుల్‌గాంధీ సమక్షంలో మాట ఇచ్చినట్లుగానే వారి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిసి కులగణన చేపట్టడం జరిగింద న్నారు. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఉన్న బిసి, ఎస్సీలకు రాజకీయంగా, విద్యాపరంగా, ఆర్థికపరం గా అన్ని విధాలుగా సమ న్యాయం చేసేవిధంగా ఈ కుల గణన ద్వారానే సామాన్య ప్రజలకు సంబం ధించిన ఆర్థిక స్థితిగతులను, వారికి రావాల్సిన, కావాల్సిన పథకాల గురించి బడ్జెట్‌లో కేటాయిం చాల్సిన ఆర్థిక వనరుల విషయంలో సరైన సమాచారం అందుతుందని, అందువల్లనే ఈ కుల గణన సర్వే చేయడం జరుగుతుందన్నారు.

ప్రజలు సర్వేకు సహకరించాలని, కుల గణన విషయంలో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేవిధంగా ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. బిసిలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా తొక్కిపెట్టాలని సామాజిక మాధ్యమాల్లో కొంతమంది చేస్తున్న ఈ విష ప్రచా రాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.



మాట్లాడుతున్న నరేందర్‌రెడ్డి

కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ డాక్టర్ వాహిద్‌ఖాన్, సీనియర్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, శివారెడ్డి, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు గంగిశెట్టి రాజు, మండల మైనార్టీఅధ్యక్షుడు అజ్గర్, కొడకండ్ల బాలు, దప్పు గణేష్, ఆంజనేయులుయాదవ్, శివులు, గుండు లక్ష్మణ్, ముట్రాజ్‌పల్లి జహంగీర్, శ్రావణ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**గజ్వేల్, నవంబరు 11 (ప్రభాతవార్త):** ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ అండర్-14 బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఆర్అండ్ఆర్ కాలనీ గజ్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న బి. అక్షిత, ఎస్.పవిత్ర, అండర్-17 వాలీబాల్ బాల బాలికల విభాగంలో స్వామినాయక్, కావ్య, ఇందు, దీక్షేశ్వరిలు ఎంపిక చేయబడ్డారని ప్రధానోపా ధ్యాయుడు కరీమొద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా క్రీడాకారుల ఎంపికలో భాగంగా చేగుంటలో నిర్వహిం చిన పోటీలలో మెరుగైన ప్రతిభను ప్రదర్శించి ఎంపిక అయ్యారని తెలి పారు. ఉమ్మడి జిల్లా స్థాయిలో వాలీబాల్ పోటీల్లో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. వారితో పాటు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సిహెచ్.ప్రశాంత్, పాఠశాల ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు నీరుడి ఆండాలు విద్యార్థులను అభినందించారు. కాగా రాష్ట్ర స్థాయి పోటీలు మెదక్ జిల్లా చేగుంటలో ఈనెల 17వ తేదీనుండి జరుగనున్నట్లు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి హరీష్‌రావు కృషి : మాజీ సర్పంచ్

**చిన్నకోడూరు, నవంబరు 11, ప్రభాతవార్త** : గ్రామాల అభివృద్ధికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు కృషి చేస్తున్నారని విఠలాపూర్ మాజీ సర్పంచ్ మద్దికుంట నవీన్ అన్నారు. మండల పరిధిలోని విఠలాపూర్ నుంచి గంగాపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆదేశాల మేరకు రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. డబుల్ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు ఎంతో సౌకర్యవంతం గా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సాగర్‌రెడ్డి, మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రియాంక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**-కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు బక్కెల్లి బాలకిషన్**

**మర్కుక్, నవంబరు 11 (ప్రభాతవార్త):** దళిత వివాహిత ప్రియాంక కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు బక్కెల్లి బాలకిషన్, జిల్లా ఉపాధ్యక్షుడు మరాఠి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. మం డల పరిధిలోని ఎర్రవల్లి గ్రామానికి చెందిన వివాహిత ప్రియాంక గ్రామానికి చెందిన కుంట భాస్కర్ అనే వ్యక్తి వేధింపులకు గురిచేయడంతో ఆత్మహత్య చేసుకున్న సంగతి అందరికి తెలిసిందే. సోమవారం మృతురాలి కుటుంబా నికి న్యాయం చేసి భాస్కర్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయా లని సిద్దిపేటలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతురాలు ప్రియాంకకు ఇద్దరు కూతుర్లు ఉండగా ఒకరు రెండు సంవత్సరాలు, మరొకరు ఐదు నెలల పాప ఉందని, ఈ కుటుంబానికి ప్రభుత్వం మూడు ఎకరాల భూమిని కేటా యిస్తూ అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ మనుచౌదరి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

## సర్వేలో తప్పులు లేకుండా నమోదు చేయాలి

**జగదేవ్‌పూర్, నవంబరు 11 (ప్రభాతవార్త):** సమగ్ర ఇంటింటి సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా అధికారులు నమోదు చేయాలని పంచాయతీ అధికారి ఎండి.ఖాజామొహినొద్దీన్ అన్నారు. సోమవారం దౌలాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కులంకు సంబంధించిన వివరాలను కుటుంబ యజమానులు చెప్పిన విధంగా నమోదు చేయాలని, ప్రతి ప్రశ్నను పూర్తి స్థాయిలో పూరించాలని అన్నారు. సర్వేకు గ్రామాల్లోని ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సతీష్, సర్వే అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వేను పరిశీలించిన డిఆర్‌డివో

**నర్సాపూర్, నవంబరు 11, ప్రభాతవార్త:** మండలంలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను సోమవారం డిఆర్‌డివో, మండల ప్రత్యే కాధికారి శ్రీనివాస్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని రెడ్డిపల్లి, చిన్నచింతకుంట గ్రామాలను సందర్శించి ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను ఎన్యుమరేటర్‌లు సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు.

అంతేగా కుండా ఈ సర్వేలోఎటువంటి తప్పులు ఉండకుండా చూడాలన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి యజమానితో అన్నికుటుంబ వివరాలు అడిగి తెలుసు కొని పూర్తి సమాచాన్ని తెలుసుకోని పర్వేలో నమోదు చేయాలన్నారు. ఈసందర్భంగా ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్‌లకు ఆయన పలు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపిడివో మధులత, ఎంపివో వైద్య శ్రీనివాస్, ఎన్యుమరేటర్‌లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి సురేష్ శెట్కార్‌ను కలిసిన ఇప్పపల్లి నర్సింలు

**సదాశివపేట, నవంబరు 11 ప్రభాతవార్త:** జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్‌ను సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం నూతన అధ్యక్షులు ఇప్పపల్లి నర్సిములు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఇప్పపల్లి నర్సిములుకు ఎంపీ సురేష్ శెట్కార్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సిములు, ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి పోలిస్ సంతోష్ పాటిల్, చెల్మెడ బస్వరాజు, సతీష్ పాటిల్, యువజన ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, మహిళా ప్రధాన కార్యదర్శి గొర్రెగట్టు శారద, కొంక అన్న పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఇవోగా లీలావతి బాధ్యతల స్వీకరణ

**వెల్దుర్తి, నవంబర్ 11 ప్రభాతవార్త:**

మాసాయిపేట మండల విద్యాధికారిగా సోమవారం లీలావతి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆమెకు ఘనంగా స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అందుబాటులో ఉంటానని, ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తా మన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు రాజేశ్వర్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అట్టర్ ప్లాప్ : ఎమ్మెల్యే

**రాయపోల్, నవంబరు 11 ప్రభాతవార్త :** కాంగ్రెస్ పాలనలో ప్రజల నుంచి తీవ్రస్థాయిలో వ్యతిరేకత మొదలైందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు రాజారాం మధు వాళ్ల అన్నయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆనంతరం విలేకురుల సమావేశంలో మాట్లా డుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైందని,కాంగ్రెస్ పాలన అట్టర్‌ప్లాప్ షోఅని అన్నారు.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం మీద వ్యతిరేకతో అధికారులపైన దాడులు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క అధికారిపైన దాడిజరగలేదని, సిఎం సొంత నియో జకవర్గంలో అధికారులపై దాడిచేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటివరకు రైతు భరోసా ఎగట్టారని, రుణ మాఫీపూర్తి చేయలేదని అలాగే దుబ్బాక నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసారని కాని ఇంత వరకు ధాన్యం కొనుగోలు చేయలేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వరశర్మ, మాజీ జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, నాయకులు రాజిరెడ్డి,ఇప్ప దయాకర్, కల్లూరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తిరు పతి నర్సింలు, కరుణాకర్, నాయకులు రాంచంద్రంగౌడ్, కొత్తపల్లి టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బాల్‌నర్స్, నాయకులు సత్యం, యాదగిరిగౌడ్, ఉప్పరి స్వామి, రాజాగౌడ్, రాజానర్స్, నవీన్, బార్గవ్, మురళి పాల్గొన్నారు.



పడకల్ గ్రామంలో కుటుంబ సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

## కొనసాగుతున్న కుటుంబ సర్వే పనులు

### సూచనలు చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి

**తలకొండపల్లి, నవంబర్ 11,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలం లోని ఆయా గ్రామాల్లో సోమవారం నాడు కుటుంబ సర్వే ప్రారంభించారు. మండలంలోని ఆయా గ్రామాల ఎనిమినేటర్లు స్టిక్కర్ వేసిన ఇండ్ల వద్దకు వెళ్లి ఇంటి యజమానులు వారి కుటుంబ సభ్యులతో పూర్తిస్థాయి సమాచారం సేకరించి ప్రభుత్వం అంది అందజేసిన పత్రాలలో నింపి వేస్తున్నారు. మండలంలోని పడకల్ గ్రామంలో నిర్వహిస్తున్న కుటుంబ సర్వేను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ఎంతో ప్రతిష్టాత్మకంగా గణన కోసం కోసం సర్వే నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ సర్వే ఫారం లోని ప్రతి ఒక్కదానికి నిష్పక్షపాతంగా ఎనిమినేటర్లకు జవాబులు ఇవ్వాలని ఆయన సూచించారు. నిర్వహిస్తున్న ఎనిమినేటర్, మండల ఎంపీడీవో శ్రీకాంత్,తాసిల్దార్ నాగార్జున మండలం పంచాయతీ అధికారి రఘులు పాల్గొని ఎనిమరేటర్లకు పలు సూచనలు కోడ్ నెంబర్లు తెలియజేశారు. మండలంలోని గ్రామా ల్లో ఎంపీడీవో శ్రీకాంత్లు సందర్శించారు. .ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్వేను పూర్తిస్థాయిలో సమాచారం సేకరించి సర్వే పత్రాలను పూర్తి చేయాలని ఇలాంటి తప్పులు దొరకకుండా పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని ఈ సందర్భంగా వారు పలు సూచనలు .,సలహాలు చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, ఆమనగల్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యాట నరసింహ , కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు మోహన్ రెడ్డి, అంజయ్య గుప్తా, కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్ , రేణు రెడ్డి ఆయా గ్రామాల్లో ఎనిమిటేటర్లు గ్రామ కార్యదర్శులు తదితరులు.

## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**తలకొండపల్లి, నవంబర్ 11,ప్రభాతవార్త :**తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం నాడు పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్ల కొనుగోలు కేంద్రాలను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. మండలంలోని పడకల్, తలకొండపల్లి, వెల్జాల్ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుల నుంచి వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అధిక రేటు కల్పిస్తుందని ఆయన అన్నారు. సన్న వడ్లకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 500 రూపాయలు బోనస్ కల్పిస్తుందని ఎమ్మెల్యే రైతులకు సూచించారు . ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని ఆయన రైతులకు హితవ్ పలికారు. అనంతరం, పడకల్ వెల్జాల్ గ్రామంలో గల వరి ధాన్యం కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగల్ బిండ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, తాసిల్దార్ తాసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో శ్రీకాంత్, మండల వ్యవసాయ అధికారి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకరి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర నాయకులు దోమ మోహన్ రెడ్డి, అంజయ్య ,యాట నరసింహ, డేవిడ్, రైన్ రెడ్డి ,శ్రీశైలం, రమేష్ యాదవ్, రాములు, కాకి కృష్ణ, డిగ్రీ కృష్ణయ్య, సురేష్, తోపాటు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## నేడు విద్యుత్తు నిలిపివేత : ఏఈ ఈశ్వర్

**కేశంపేట నవంబ12 ప్రభాతవార్త** కేశంపేట మండల పరిధిలోని కొన్ని కొండారెడ్డిపల్లి తొమ్మిది రేకుల నిర్దా వెళ్లి, కేశంపేట లీడర్ పరిధిలోని గ్రామాల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కేశంపేట ఏ ఈ ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. 12/11/24 మంగళవారం, ఉదయం 10:00 నుండి మధ్యానం 3:00 వరకు 33 కేవీ కేశంపేట ఫీడర్ పై చెట్ల కొమ్మలు తొలగించటం జరుగుతుంది. కావున మంగళవారం, ఉద యం 10:00 నుండి మధ్యానం 3:00 వరకు సబ్‌స్టేషన్ విద్యుత్తు సరఫరాలో అంతరాయం జరుగుతుందని. అందువలన వినియోగదారులు అందరు సహకరించాల్సిందిగా కోరుతున్నట్లు విద్యుత్ ఏయి ఈశ్వర్ కేశంపేట ఒక ప్రకటనలో తెలిపారు.

## కొనసాగుతున్న కుటుంబ సమగ్ర సర్వే



**కేశంపేట నవంబర్ 11 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టమాత్మకంగా చేపట్టిన కులగలన కుటుంబ సర్వే ప్రణాళిక బద్ధంగా కొనసాగుతున్నట్లు కేశంపేట ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో సిబ్బందితో కలిసి సమగ్ర కుటుంబ సర్వే జరుగుతున్న కాకునూరు, కేశంపేట, లింగంధన, అల్వాల, బైర్ ఖాన్ పల్లి, గ్రామపంచాయతీలలోని మెనీ మోర్ రిటర్లను మరియు సర్వేలను మరియు సర్వేలను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో ఎలాంటి తప్పులు దొరలకుండా సరైన పద్ధతిలో నిర్వహించాలని ఆయన ఎనిమరేటర్లకు పలు సూచనలు చేశారు. సోమవారం వరకు జరిగిన సర్వేలో 2615 కుటుంబాలను సర్వే చేసినట్లు ఆయన తెలిపారు. సర్వే నిర్వహిస్తున్న సమయంలో అవసరమైన ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టా పాస్ బుక్‌లను తమ వద్ద ఉంచుకొని తమ వద్దకు వచ్చిన ఎనిమరేటర్ సిబ్బందికి అన్ని విధాల సహకరించాలని ఆయన సూచించారు. ఆయా గ్రామానికి సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు డిఆర్డిప ఏటిఎం భగవంతు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు

**వెల్దుర్తి, నవంబరు 11 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బస్వాపూర్ లోని శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామిఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసంలో వచ్చే సోమవారం మంచి రోజుగా భావించి అనుకున్న పనులు జరుగుతాయని భావించి మహిళలు స్వామి వారికి కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహిం చారు. దీంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

# నూతన రోడ్లకు ప్రభుత్వం పెద్దపీట

### రెండు నెలల్లో పనులు ప్రారంభం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, నవంబర్ 11 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పంచాయతీ రాజ్,రోడ్లు భవనాల రోడ్ల గుంతలు పూడ్చేందుకు అమెరికా టెక్నాలజీతో గుంతలు పూడ్చి కొత్త రోడ్లను వేయుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.సోమవారం మొయినాబాద్ మండలంలోని చిల్కూరు నుండి తంగడిపల్లి రోడ్డులో గల గుంతలను అమెరికన్ టెక్నాలజీ మిషనరీతో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల నుండి మండలాలలకు ప్రతి తండాలలో కూడా సిసి రోడ్లు వేయుటకు టెండర్లు పిలవడం జరిగిందని, పనులు రెండు నెల్లల్లో ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. గత సంవత్సరాలుగా గుంతలు ఉన్న రోడ్లలో అనేక ప్రమాదాలు జరిగి ప్రజలు ఆసుపత్రిల్లో ఉంటున్నారని, ఈ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి సారధ్యంలో అన్ని రోడ్లకు మరమ్మత్తులు చేయడం, కొత్త రోడ్లను వేయటం కొరకు మంచి నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఉప్పల్ నుండి నాంపల్లి ఫ్లైఓవర్ గత మూడు సంవత్సరంలో పిల్లర్ల దశలోనే నిలిచిపోయిందని, తాము కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి 18 నెలలు పూర్తి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం 15వేల కి.మీ రాష్ట్రంలో డబల్ రోడ్లు వేయుటకు టెండర్ల ప్రక్రియ ప్రారంభించనున్నామని తెలిపారు. ఇటీవలే రోడ్లు, భవనాల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా 156 మందిని నియమించి ఈ రోడ్ల నిర్మాణాల పనులు వేగవంతం చేయుటకై ఆదేశించినట్లు ఆయన తెలిపారు. గతంలో 2020 సంవత్సరంలో రోడ్లు నిర్మాణం కొరకు రూ.1800కోట్లు మంజూరు అయినప్పటికి పనులు ప్రారంభించలేదని, తాము ఆ పనులు వెంటనే ప్రారంభిస్తామని మంత్రి తెలియజేశారు. ఈ పనులకు అటవీ అనుమతులు, ఎన్జీటీ గ్రీన్ బెల్ట్ క్లియరెన్స్ లేక పనులు పురోగతిలో లేవని, ఈ ప్రభుత్వం అన్ని అనుమతులు తీసుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చీప్ విప్ పట్నం మహేం దర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, రోడ్లు భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీ డి.హరిచందన, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి



**శంషాబాద్. నవంబర్ 11. ప్రభాతవార్త.** శంషాబాద్ పట్టణంలోని మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 186వ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రియాంక ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో విద్యార్థినిలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మ మహేందర్ రెడ్డి. వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ పాఠశాలలో మంచి ప్రతిభ కనబరిచి స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థినులను సన్మానించారు. పాఠశాల విద్యార్థినీలుసానియా కాజా.సానియా ఖాదర్. భువనేశ్వరి. గౌసియా. అమీనాలను సత్కరించారు.

## ఘనంగా యూబిఐ 106వ వార్షికోత్సవం

**ఘట్‌కేసర్, నవంబర్ 11, ప్రభాతవార్త:** యూనియన్ బ్యాంకు అందిస్తున్న సేవలతో పేదలకు ఎంతోమేలు జరుగుతు ందని సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లోని యూనియన్ బ్యాంకులో సోమవారం 106 వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు, సిబ్బంది కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. రాంరెడ్డి పాల్గొని మాట్లాడుతూ 1919లో మహాత్మాగాంధీ ప్రారంభించి దాదాపు 106 సంవత్సరాలు అవుతుందని తెలిపారు. 106 సంవత్సరాలుగా వినియోగదారులకు ఏలాంఇ ఇబ్బందులు కల్గకుండా సేవలు అందించిందని తెలిపారు. ఈకార్యక్రమంలో యూబిఐ మేనేజర్ వివేక్‌కుమార్, సహకార సంఘం ఎండి రాహుల్, సహకార సంఘం డైరెక్టర్ గోపు బాల్‌రాజ్‌యాదవ్, బీబీఎం క్రిసోలైట్, శ్రీవర్ణ, జి.సంధ్య, పి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. యూబిఐ బ్రాంచ్-3లో జరిగిన కార్యక్రమంలో మేనేజర్ జి.అనిల్‌కుమార్, డిప్యూటి మేనేజర్ కిషన్‌లు వినియోగదారుల సమక్షంలో జ్యోతి వెలగించి కేక్ కట్ చేసి తినిపించారు.

## శీతల్ ఆదేశాలు అమలు చేసిన జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారులు

**వికారాబాద్ రూరల్, నవంబర్ 11, ప్రభాతవార్త:** .వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొంపల్లిలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం ను వికారాబాద్ జిల్లా న్యాయసేవ సెక్రటరీ, న్యాయమూర్తి డి.బి. శీతల్ గత నెల 28న వృద్ధ ఆశ్రమమును సందర్శించడం జరిగింది. అక్కడఉన్నా ఇబ్బందులను, ఆశ్రమంలో మతిస్థిమితం లేనివారు వృద్దులు, ఆనాధలుగా ఉన్న బాలికలను చూసిన న్యాయమూర్తి డి.బి.శీతల్ నిర్వాహకులకు పలు ఆదేశాలిచ్చారు. అందరిని వేరువేరుగా ఉంచాలని, శుభ్రత పాటించాలని పలు చెప్పారు. ఇందులో ఉన్నటు వంటి ఇద్దరు బాలికలను నందిని. పండు అనే బాలికలను ఈ వృద్ధ ఆశ్రమము నుంచి వీరిని ప్రత్యేక హోమ్‌కి పంపాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. దీనికి స్పందించిన జిల్లా సంక్షేమ అధికారి, కమిటీ అధికారులు ఈ ఇద్దరు బాలికలను కొంపల్లి ఆశ్రమము నుంచి తీసుకెళ్లి పరిగి లోని బాలసదన్ లో చేర్పించినట్లు జిల్లా న్యాయసేవ అధికారా సంస్థ కార్యదర్శి డి.బి.శీతల్ తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



**మాడ్గుల, నవంబర్ 11 ప్రభాతవార్త:** కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి విదేశీ లండన్ పర్యటన విజయవంతంగా ముగుంచుకొని హైదరాబాద్ వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని అమన్ గల్ మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భట్టుకిషన్ రెడ్డి, పీసీసీ సభ్యులు మైసిగండి శ్రీనివాస్ గౌడ్, ఆమనగల్ మాజి జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, కడ్తాల్ మాజి ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ ముదిరాజ్, మాడ్గుల మాజి సర్పంచ్ కొండల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా యుత్ కాంగ్రెస్ నాయకులు కొప్పుల శేఖర్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి వెంకటయ్య గౌడ్ ఎమ్మెల్యే గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## 32 సంవత్సరాల తర్వాత కలిసిన స్నేహితులు



**మాడ్గుల, నవంబర్ 11,ప్రభాత వార్త :** ప్రతి ఒక్కరి జీవితంలో గుర్తుండే తీపి జ్ఞాపకాలు చిన్నతనంలోనే ఉంటాయని కొలుకులపల్లి పాఠశాల పూర్వ విద్యార్థి, మాడ్గుల ఎంపీటీసీ సభ్యులు కొత్త పాండు గౌడ్ తెలిపారు.బాల్య మిత్రులు 32సంవత్సరాల కిందట 199293 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమావేశం ఆదివారం మాడ్గుల మండలం లోని కొలుకులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానించారు. చదువు అనంతరం వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ వాళ్లందరూ వచ్చి ఒకరికొకరు కలుసుకుని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు.కొత్త పాండు గౌడ్ పంజుగుల వెంకటేష్ గౌడ్ గుమ్మడి వెళ్లి లక్ష్మయ్య కడారి వాసుదేవ్ మధుకర్ గౌడ్ ఆర్ వెంకట్ రెడ్డి నర్సింగ్ కృష్ణ గౌడ్ జి మదర్ బి సాయిరెడ్డి వనజాత స్వప్న మల్లమ్మ శిరీష రాజేశ్వరి అనిత భారతమ్మ రామేశ్వరి చంద్రకళ గురువులు పరమేశ్వర్ రామనాథం జగత్ రెడ్డి సత్తయ్య జగదీశ్వర్ రెడ్డి ఉన్నారు.

## ఇంట్లో బంగారం, వెండి చోరీ



నజ్దిక్ సింగారంలో చోరీ గురైన ఇల్లు

**యాచారం,నవంబర్ 11 ప్రభాతవార్త** కొమరవెల్లి మల్లన్న ఆలయ దర్శనానికి వెళ్లిన ఇంట్లో దొంగలు మాటువేసి బంగారం వెండి దొంగిలించిన సంఘటన యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సిఐ నరసింహారావు తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని నజ్దిక్ సింగారం గ్రామం చెందిన కడారి వెంకటేష్ శనివారం కుటుంబ సమేతంగా కొమరవెల్లి మల్లన్న జాతర వెళ్లారు. సోమవారం ఉదయం నాలుగు గంటలకు ఇంటికి చేరుకోగా ఇంటి తలుపులు తెరిచి ఉండి. బీరువాలో సుమారు రెండు తులాల బంగారం, 15 తులాల వెండి దొంగిలించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ..నోట్ పై సీఎం ఫోటో1.. నజ్దిక్ సింగారంలో చోరీ గురైన ఇల్లు

## నేడే నంది వనపర్తిలో జాబ్ మేళా..

**యాచారం,నవంబర్ 11, ప్రభాతవార్త..**మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మండల మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నేడు మంగళవారం రోజున గ్రామంలోని జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ ఆవరణలో ప్రముఖ ఎలక్ట్రానిక్ మానుఫాక్చరింగ్ కంపెనీ మెగా జాబ్ మేళా నిర్వహించడ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో 18 నుండి 28 సంవత్సరాల లోపు వయసు ఉన్నవారు తమ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలని నిర్వాహకులు కోరారు. మెగా జాబ్ డ్రైవ్ ఇంటర్వ్యూ ఉదయం 9 నుండి మధ్యాహ్నం 1 వరకు ఉంటుందన్నారు. హోదా: టెక్నికల్ అసోసియేట్ గా పని ప్రదేశం తుక్కుగూడ కొంగర కలాన్ ఉంటుందని.అర్హత10వ తరగతి, ఇంటర్, ఐటీఐ గ్రాడ్యుయేషన్ జీతం: 15,000/ఉచిత రవాణా సౌకర్యం, 2 సార్లు ఉచిత ఆహారం సౌకర్యాలు ఉంటాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సమయానికి ఇంటర్వ్యూకు విచ్చేసి అవసరమైన పత్రాలు : ఆధార్,పాన్, బ్యాంక్ వివరాలు, 10వ తరగతి మెమో, 3 పాస్‌ఫోటోలు, రెజ్యూమ్ జిరాక్స్ అందజేయాలని సూచన చేశారు.

## కార్ డ్రైవర్ నిర్లక్ష్యం.. ఒకరు మృతి

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 11, ప్రభాతవార్త :** కార్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపి ఒకరి మృతికి కారణమయ్యాడు. ఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగల్ పల్లి గేటు వద్ద చోటుచేసుకుంది. సిఐ సత్యనారాయణ తెలిపిన కథనం ప్రకారం.. హైదరాబాద్ నుంచి ఇబ్రహీంపట్నం వైపు వస్తున్న ద్విచక్ర వాహనం మంగల్ పల్లి గేటు వద్దకు రాగానే కళ్ళజోడు కోసం రోడ్డు పక్కన దుకాణం వద్ద హనాన్ని నిలుపరు. అటుగా వస్తున్న కార్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడంతో ఆగి ఉన్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టాడు. దీంతో పోలేపాక రాములమ్మ (35) అక్కడికక్కడే మృతి చెందింది. మృతురాలి కొడుకుకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. రాములమ్మ మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం మర్చురికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతురాలి భర్త పోలేపాక సాయిలు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

# ప్రభుత్వ అధికారులపై దాడిని ఖండిస్తూ నిరసన



**కోడంగల్ రూరల్, నవంబర్ 11,ప్రభాతవార్త** లగచర్ల గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, మండల తహాసిల్దార్ విజయ్ కుమార్ మిగతా అధికారులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కొడంగల్ ఎంపీడీవో ఉషశ్రీ అన్నారు. కోడంగల్ లోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో అధికారులతో కలిసి నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ప్రజాభిప్రాయ సేకరణకు వస్తే వారిపై దాడి చేయడం సరికాదన్నారు. ప్రజాస్వామ్యములో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలి తప్ప దాడులు చేయడం సరైంది కాదన్నారు. అధికారులపై దాడి చేయడమే కాకుండా వారి వాహనాలను కూడా ధ్వంసం చేశారన్నారు. ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమన్నారు, ఇలాంటి వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షులు కొండన్న. హాస్టల్ వార్డెన్ హనుమంత్ రెడ్డి. సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణారెడ్డి. పంచాయతీ కార్యదర్శులు కె,రాజశేఖర్. ఉదయ్. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**తలకొండపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట..**

**తలకొండపల్లి నవంబర్ 11,ప్రభాతవార్త** తలకొండపల్లి మండల కేంద్రంలో వికారాబాద్ జిల్లాలోని కలెక్టర్ ప్రతిజ్ఞ జైన్ పై జరిగిన దాడికి బదులుగా సోమవారం తలకొండపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందర మండల



అధికారులు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని ఫార్మా కంపెనీ భూసేకరణ ప్రక్రియలో భాగంగా గ్రామసభలో పాల్గొనడానికి వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్,అదనపు కలక్టర్ ,కడా ప్రత్యేక అధికారి, కొండగల్ తహశీల్దార్ ,ఇతర రెవిన్యూ సిబ్బంది పై దాడిని ట్రెసా తీవ్రంగా ఖండిస్తుంది.ఇలాంటి హీనమైన చర్యల వల్ల ఉద్యోగుల తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము.రెవిన్యూ అధికారులు,సిబ్బంది వికారాబాద్ జిల్లాలో జరిగిన దాడికి నిరసనగా ట్రెసా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు వంగా రవీందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కె. గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విధులు బహిష్కరణ చేయాలని తెలిపారు.అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ ఉద్యోగులందరు నల్లబాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని, నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగార్జున, ఆర్ఐ లు మంజుల, శ్రావణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రమేష్, హైమావతి, రమాదేవి, రికార్డు అసిస్టెంట్ రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో రెవెన్యూ అధికారుల నిరసన

**కడ్తల్, నవంబర్ 11 ప్రభాత వార్త:** వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై సోమవారం లాగచర్ల గ్రామస్తుల దాడిని ఖండిస్తూ రెవెన్యూ అధికారులు నిరసన వ్యక్తం చేశారు. కడ్తాల్ మండల తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో మండల రెవెన్యూ అధికారులు నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఫార్మా కంపెనీ భూముల విషయమై గ్రామస్తులతో, రైతులతో మాట్లాడానికి వెళ్ళిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ అధికారులపై దాడులు చేయడం సరికాదని వారు పేర్కొన్నారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని వారు అన్నారు.

## కార్తీక సోమవారం..అన్నప్రసాద వితరణ

**ఘట్‌కేసర్, నవంబర్ 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో కార్తీకమాసం రెండో సోమవారం సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. శ్రీభ్రమరాంబికామల్లికార్జునస్వామి దేవాలయంలో కార్తీక మాస పూజలు ఘనంగా జరుగుతున్నాయి. ఘట్‌కేసర్ సహకార సంఘం డైరెక్టర్ గోపు బాల్‌రాజ్‌యాదవ్ విచ్చేసి ఆలయంలో స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి అన్నప్రసాద వితరణ కోసం రూ.5,000లు విరాళంగా అందజేశారు. ఆలయ ధర్మకర్తలు కంట్లం గౌరీశంకర్, శివకుమార్, అర్చకులు శ్యామ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో కార్తీక పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

# కొనుగోలు చేసిన భూములను కబ్జా చేయడానికి కుట్ర

### ప్రాణహాని ఉన్నది.. రక్షణ కల్పించాలని పోలీసులకు వినతి

### మాజీ వైస్ ఎంపీపీ నీలం మోహన్ నాయక్



**శంషాబాద్, నవంబర్ 11. ప్రభాతవార్త.** శంషాబాద్ మండలం మదనపల్లి రెవిన్యూ పరిధిలో తాను ఖరీదు చేసిన భూములను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తూ తనపై దాడులకు పాల్పడుతున్న వారిపై చర్య తీసుకోవాలని శంషాబాద్ మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ వంకడవత్ నీలం మోహన్ నాయక్ . మదనపల్లి తండ మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాలుగా తాను సాగు చేసుకుంటున్న భూమిని కబ్జాకు ప్రయత్నిస్తూ దాడులకు పాల్పడుతున్న వారి ద్వారా తమకు ప్రాణహాని ఉన్నదని వారు పేర్కొన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మేకల బండ తండాకు చెందిన మాజీ ఎంపీటీసీ సరిత రవీందర్ నాయక్ మరికొందరు కలిసి అకారణంగా తమపై దాడులకు పాల్పడి భూమిని కబ్జా చేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మదనపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 50/ 20. 50 /29. 50 /68.లలో తాము వ్యవసాయ భూమిని ఖరీదు చేసి అందులో సాగు చేసి జీవిస్తున్నామని తెలిపారు. ఈ సర్వే నంబర్లతో ఏమాత్రం సంబంధంలేని రవీందర్ నాయక్ మరికొందరు కలిసి సాగు చేసుకుంటున్న భూములను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రవీందర్ నాయక్ కుటుంబ సభ్యులు తమకు ఉన్న 25 ఎకరాల భూమిని దాదాపు 20 సంవత్సరాల క్రితం అమ్ముకొని ప్రస్తుతం తాము సాగు చేసుకుంటున్న భూమి తమదే అంటూ దౌర్జన్యానికి దిగుతున్నారని ఆరోపించారు. వీరు గతంలో విక్రయించిన భూమిని కొన్ని సంవత్సరాల తర్వాత తాము విక్రయించలేదని తిరిగి గొడవ చేసి డబ్బులు వసూలు చేశారని అన్నారు. అప్పట్లో వారి భూమి ఖరీదు చేసిన వ్యక్తులు డిడి రూపంలో చెక్కుల రూపంలో రెండవసారి డబ్బులు చెల్లించారని వివరించారు. తాము ఖరీదు చేసిన భూమిని చదును చేసి వ్యవసాయానికి అనుకూలంగా మార్చుకొని పంటలు పండిస్తుండడంతో ఆ భూమిపై కన్నేసిన కొందరు వ్యక్తులు తమపై దాడులకు పాల్పడుతూ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మేకల బండ తండావాసులను రెచ్చగొట్టి దాదాపు 100 మందితో గుంపుగా వచ్చి దాడులకు పాల్పడుతున్నారని తమ వాచ్మెన్ పై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని తెలిపారు. ఈ విషయమై తాము ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసినట్లు మోహన్ నాయక్ తెలిపారు. వేయి రూపాయల సార్లు దాడులకు పాల్పడడంతో తాము పోలీసులను ఆశ్రయించడంతోపాటు న్యాయస్థానాన్ని ఆశ్రయించి పోలీసు ప్రొటెక్షన్ తీసుకున్నామని తెలిపారు. అయినప్పటికీ వారు విచక్షణ రహితంగా దాడులకు పాల్పడుతున్నారని వారి నుండి తమ ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. రాజకీయ విభేదాలను దృష్టిలో ఉంచుకొని తమపై వేధింపులకు పాల్పడుతున్నారని అన్నారు.

## జవాబుదారీగా అధికారులు పనిచేయాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**సంగారెడ్డి బ్యూరో, నవంబరు 11 ప్రభాతవార్త:** అధికారులు జవాబుదారుగా పనిచేయాలని, రానున్న ప్రజావాణిలో ఏయే శాఖల వద్ద ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయో తెలపాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి అదనపు కలెక్టర్ నగేష్ 65 దరఖాస్తులు స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రానున్న ప్రజావాణిలో ఏయే శాఖలవద్ద ఎన్ని దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయో తెలపాలని ఆదేశించారు. ఆయాశాఖలకు వచ్చిన దరఖాస్తులు ధరణి-17, డబల్ బెడ్ రూమ్ ఇళ్లు-4, ఇతర సమస్యల-44 అని తెలి పారు. ప్రజావాణి కార్యక్రమంలో జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్‌డీవో పీడీ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ కోచ్‌ను నియమించండి

**సంగారెడ్డి, నవంబరు 11, ప్రభాతవార్త:** పట్టణంలోని స్విమ్మింగ్ పూల్‌లో కోచ్‌ను నియమించాలని సోమవారం విద్యార్థులు జిల్లా కలె క్టరేట్‌లో అదనపు కలెక్టర్ మాధురికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గత 3 నెలల క్రితం స్విమ్మింగ్ కోచ్‌గా పని చేస్తున్న శ్రీనివాస్‌గౌడ్ పదోన్నతిపై కరీంనగర్‌కు బదిలీపై వెళ్లినా అతన స్థానంలో మరో కోచ్‌ను నియమించలేదని పేర్కొన్నారు.కోచ్ లేక తాము ఈత నేర్చుకునేందుకు నిత్యం అవస్థలు పడతున్నామని, ప్రమాదం చోటు చేసుకునే అవకాశాలు ఉన్నాయని, అందుకు త్వరగా కోచ్‌ను నియమించాలని వినతి చేశారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, నవంబరు 11,(ప్రభాతవార్త)**: రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు పేద నిరు పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు వరి రైతులకు ప్రభుత్వ ధరతో పాటు రూ.500లు బొనస్‌గా ఇస్తున్నట్లు ఆయన వివరించారు. వరి రైతులు దళారులవద్దకు వెల్లకుండ ప్రభుత్వం నిర్వహించిన కొనుగోలు కేంద్రాల వద్ద వరి దాణ్యాన్ని విక్రయియించాలని అన్నారు. ప్రభుత్వ నిబందల ప్రకారం తేమ శాతం 17కు పెరగకుండ చూసుకోవాలని తెలిపారు. అలాగె నాణ్యమైన వరిదాన్యంతో గరిష్టధర పొందాలని రైతులకు సూచించారు.

**వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి**

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గాలిగూడ మాజి సర్పంచ్ యాదయ్యతో పాటు పరిసర గ్రామ రైతులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కోరారు. పెద్ద ఎల్కిచర్ల పరిధిలో గాలిగూడ, ధర్మ్యతాండ, వీరన్నపేట, హాజీపేట రైతులు ఉన్నట్లు వారు తెలిపారు. ఇక్కడ అధికంగా వరిపంట సాగు చేస్తున్నట్లు వివరించారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే వీలైనంత త్వరగ పెద్ద ఎల్కిచర్లలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సంబధిత అధికారులకు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ధామోదర్‌రెడ్డి, ఎడిఎ రాజరత్నం, ఏఓ రాజేందర్‌రెడ్డి, ఏఈఓ గౌరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి, చలివేంద్రంపల్లి రాజు. బిసిసెల్‌తాలుక అధ్యక్షుడు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు వడ్డెవెంకట్‌రాములు, కిసాన్‌సెల్ మండల అధ్యక్షుడు వెంకట నర్సింహారెడ్డి, బప్పరాజ్, ఎజాజ్‌ఆలీ, నర్సింహాలు, అక్రమ్, కృష్ణ,రవి, చందు, శ్రీనివాస్, ఆంజనేయులు, సత్యనారాయణరెడ్డి, రజిత, వెంకటయ్య, అన్వర్, మహిమూద్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి క్రిస్టియన్ మెథడిస్టు జాతర ప్రారంభం

**ధారూరు, నవంబరు11, ప్రభాతవార్త** : ధారూర్ మెథడిస్టు క్రిస్టియన్ జాతర ఉత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. మండల పరిధిలోని ధారూర్ స్టేషన్, దోర్నాల గ్రామాల మద్య ఉన్న కాగ్నా నది పక్కన జాతర ప్రాంగణంలో ఈనెల 12 నుంచి 17వతేదీ వరకు ఉత్సవాలు కొనసాగుతాయి. ఈ జాతరకు లక్షలాది మంది క్రిస్టియన్ భక్తులు హాజరై యేసు ప్రభువు శిలువల వద్ద ప్రార్థనలు నిర్వహిస్తారు. జాతరకు తెలంగాణ రాష్ట్రం నుంచి కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తారు. జాతరకు వచ్చే భక్తులకు ప్రత్యేక రైళ్లు, బస్సులను ఏర్పాటు చేశారు. రోడ్డు మర్గాన కాలినడకన భక్తులు జాతరకు చేరుకుని మొక్కులు తీర్చుకుంటారు. జాతర ఉత్సవాలకు మత గురువులు హాజరై దైవసందేశాలను బోధించనున్నారు. 102వ మెథడిస్ట్ క్రిస్టియన్ జాతర ఘనంగా నిర్వహించాలని ఉద్దేశంతో జాతర నిర్వాహకులు జాతరలో పలు అభివృద్ధి కార్యక్రమాలు క్రిస్టియన్ కమిటీ మెంబర్లు కే.మార్క్, గాబ్రియల్ పర్యవేక్షణలో చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్తగా పనులు చేపట్టారు.



జాతర కోసం ముస్తాబు అయిన ఏసుక్రీస్తు శిలువ

# మైనార్టీల శ్రేయస్సు కోసం ప్రభుత్వం కృషి

**రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్**
**విద్యార్థులు విద్యారంగంలో ప్రతిభను చాటాలి**
**జగ్గంగూడలోని మైనార్టీస్ గురుకుల పాఠశాలలో**
**జరిగిన జాతీయ మైనార్టీ దినోత్సవం**



మైనార్టీస్ గురుకుల పాఠశాలలో జరిగిన జాతీయ మైనార్టీ దినోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్స్

**శామీర్‌పేట, నవంబరు 11, ప్రభాతవార్త** : విద్యార్థులు విద్యారంగంలో మంచి ప్రతిభను చాటాలని, రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తుందని రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలోని మైనార్టీస్ గురుకుల పాఠశాలలో జాతీయ మైనార్టీ దినోత్సవ వేడుకలను ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగ రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ ఎండి ముజీబుద్దీన్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి వీణలు మాట్లాడుతూ భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగ ప్రతిఏటా జాతీయ మైనార్టీ దినోత్సవంను జరుపుకోవటం జరుగుతుందని అన్నారు.

విద్యార్థులు నాణ్యతగల విద్యను పొందటానికి మైనార్టీల కోసం ప్రత్యేకంగ మైనార్టీ సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని విద్యారంగంలో మంచి ప్రతిభను చాటాలని, అన్ని రంగాల్లో రాణించాలని వారు సూచించారు. మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప విద్యావేత్తలుగా, ఉన్నత స్థానంలో డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, శాస్త్రవేత్తలుగా ఉన్నత అధికారులుగా రాణించాలని సూచించారు.

ఈ కార్యక్రమం మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగ జరిగింది. మైనార్టీ సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఆ తరువాత విద్యార్థులకు బహుమతుల ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ ఎంపిటిసి ఇర్రి రవీందర్‌రెడ్డి, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, మైనార్టీ నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేకు సహకరించాలి



సర్వే వివరాల సేకరిస్తున్న అధికారులతో మాట్లాడుతున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

**జిల్లెడుచౌదరిగూడ, నవంబర్ 11,(ప్రభాతవార్త)**: గ్రామాల్లోని ప్రజలు ప్రభుత్వం నిర్వహిస్తున్న పమగ్ర కుల గణన సర్వేకు పూర్తి స్థాయిలో సహాకరించాలని ఎంపిడిఓ ప్రవీన్‌కుమార్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో చేస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. సర్వే చేస్తున్న సిబ్బందితో ఆయన మాట్లాడారు. కుటుంబ సభ్యులవివరాలు సూర్తి స్థాయిలో చేపరించాలని ఆయనతెలిపారు. ఇప్పటి వరకు మండలంలో 1638 ఇళ్ల సర్వే పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. గ్రామంలో తమ ఇళ్ల వద్దక వస్తున్న అధికారులకు ప్రజలు సహకరించాలని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ హన్మంత్‌రెడ్డి ఉన్నారు.

## దేవాలయ పున ఃపతిష్ట కార్యక్రమానికి ఆహ్వానం



కరపత్రాలను ఇచ్చి ఆహ్వానం పలుకుతున్న కమిటీ సభ్యులు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 11** : షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫరూఖ్‌నగర్‌లో శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయ పున:నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, సీనియర్ జర్నలిస్టు కేపీ, కస్తూరి రంగనాథ్ తదితరులను కమిటీ నిర్వాహకులు ఆహ్వా నించారు.

ఎంతో చారిత్రకమైన ఆలయ విగ్రహప్రతిష్ట కార్యక్రమంలో అందరు భాగ స్వామ్యులు కావాలని నిర్వాహకులు పిల్లి శేఖర్, కుడుముల శివ, చెర్కశివ, వీరేశం, లక్ష్మీ నర్సింహ్మా, యాదిరెడ్డి, మల్లేష్ తదితరులు ఆలయానికి సంబంధించిన కరపత్రాలను ఇచ్చి ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు

## రోడ్డునిర్మాణంలో గుత్తేదారు నాణ్యత ప్రమాణాలు పాటించాలి: చైర్మన్



బిటిరోడ్డునిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 11, ప్రభాతవార్త:** రోడ్డు నిర్మాణంలో గుత్తేదారు నాణ్యత ప్రమాణాలు పాటించాలని పోచారం మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎన్‌టీపీసీ రోడ్డు నుండి మోడీ రోడ్డు వరకు దాదాపు 30 లక్షల ప్రత్యేక నిధులతో నిర్మిస్తున్న బీటీరోడ్డు నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ పరిశీలించారు. దాదాపు 8 మీటర్ల వెడల్పుతో దాదాపు 550 మీటర్లదూరం మేరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డును పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలోనాణ్యత ప్రమాణాలుఉండేలా అధికారుల పర్యవేక్షణ తప్పని సరిగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డితో పాటు కమిషనర్ వీరారెడ్డి, స్థానిక నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నర్రీకాశయ్య,సామలబుచ్చిరెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, అబ్బవతి నర్సింహ, కేఎం.రెడ్డి, జితేందర్‌నాయక్,చక్రపాణి,బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, కొమ్ముల ప్రశాంత్, గణేశ్, నరేశ్ పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై స్ప్రింక్లరు



రైతులకు స్ప్రిక్లర్లు అందిస్తున్న నాయకులు

**కొడంగల్, నవంబరు 11 ప్రభాతవార్త** : రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ అన్నారు.సోమవారం కొడంగల్ పట్టణంలోని నాలుగో వార్డులోని గుండ్లకుంట గ్రామానికి చెందిన 19 మంది రైతులకు సబ్సీడీ స్ప్రిక్లర్లను మార్కెట్‌కమిటీ చైర్మేన్‌అంబయ్యగౌడ్,మున్సిపల్ కౌన్సిలర్‌లు శంకం నాయక్,రమేష్‌లతోకలిసి అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతప్రభుత్వంలో రైతులు డీడీలు కట్టి మూడేళ్ళు గడుస్తున్నా అందించలేకపోయిందని,ప్రస్తుతం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి స్ప్రిక్లర్లు, పైపులను అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో ఎస్టీసెల్ మండల అధ్యక్షులు తార్యానాయక్,రైతులు గిల్ల తిరుమలేష్,గొల్ల శ్రీనివాస్, పల్లెర్ల మల్లేష్, ఎం.వెంకటేష్,ఎస్.మల్లేష్ పాల్గొన్నారు.

## ధారూర్ లో రెవెన్యూఅధికారులు నిరసన

**ధారూర్,నవంబరు 11,ప్రభాత వార్త:** దుద్యాల్ మండలం లగచర్లలో సోమవారం జిల్లా కలెక్టర్‌ప్రతీక్ జైన్, ఇతర అధికారులపై దాడి జరగడంతో



నిరసన చేస్తున్న తాసిల్దార్‌సాజిధ బేగం, రెవె న్యూ సిబ్బంది

తహసిల్దార్ సాజిదబేగం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, జిల్లాకలెక్టర్ పై ఇతర అధికారులపై దాడి చేయడం సరికాదన్నారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకునేంతవరకు నిరసన చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహ సిల్దార్ విజేంద్ర, ఆర్ఐ స్వప్న నవీన, సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## విధులను బహిష్కరించిన రెవెన్యూ సిబ్బంది



తహశీల్ధార్ కార్యాలయానికి తాళం చేస్తున్న సిబ్బంది

**నవాబుపేట,నవంబరు 11 ప్రభాతవార్త:** జిల్లా పరిధిలోని దుద్యాల మండలం లగచర్లలో జిల్లాకలెక్టర్, తదితర అధికారులపై సోమవారం స్థానిక ప్రజలు కొందరు దాడిచేసిన ఘటనకు నిరసనగా మండల తహ శీల్ధార్‌కార్యాలయానికి తాళంవేసి సిబ్బంది విధులను బహిష్కరించారు. ఈనేపథ్యంలో పలుపనులు నిలిచిపోయాయి. రిజిస్ట్రేషన్లు కూడా నిలిపోవడంతో సుదూర ప్రాంతాలనుండి వచ్చిన కొనుగోలు దారులు, విక్రయ దారులు కొంతఇబ్బందికి గుర్రైయ్యారు. ఇదివరకు ఇలాంటి ఘటన ఎప్పుడు చోటుచేసుకోక పోవడంతో ఈ విషయం చర్చనీయాంశమైయింది. ముఖ్యంగా కలెక్టర్‌స్థాయి అధికారులపైవిచక్షణ రహితంగా దాడి చేయడంపై ఎక్కడ చూసిన ఇదే చర్చజరిగింది.

## అనాలోచిత నిర్ణయాల వల్లే కలెక్టర్‌పై దాడి

**షాద్‌నగర్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎం.ఎస్.నటరాజన్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 11** : వికారాబాద్ జిల్లా కలెక్టర్‌పై లాగచర్ల గ్రామస్థుల దాడి గర్హనీయమని షాద్‌నగర్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.ఎస్.నటరాజన్ ఖండించారు. ఫార్మా కంపెనీ భూముల కోసం గ్రామస్థులతో, రైతులతో మాట్లాడడానికి వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ అధికారులపయై మహిళలు, రైతుల దాడి ఆక్షేపనీయమని అన్నారు. అధికారుల వాహనాలపై దాడి చేసి చర్చల కోసం వచ్చిన ఐఏఎస్ అధికారిపై దాడులు సరికావని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన, ఆందోళన తెలుపవచ్చని, కానీ అది శృతిమించకూడదని పేర్కొన్నారు. ప్రతీక్ జైన్ ఒక మంచి అధికారి అని నటరాజన్ పేర్కొన్నారు.

## మ్యాజిక్ బస్సు సంస్థ ఆధ్వర్యంలో కొనసాగిన క్రీడలు




క్రీడలలో పాల్గొన్న విద్యార్థులు.

**బొంరాస్‌పేట,నవంబర్ 11,ప్రభాతవార్త** : బొంరాస్‌పేట్ హైస్కూల్లో సోమవారం మ్యాజిక్ బస్సు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్రీడలు నిర్వహించడం జరిగింది. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, మెడల్స్, షీల్డ్‌లు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిలాల్, ఉపాధ్యాయులు కాశయ్య, బాకారం మల్లయ్య, బాకారం చంద్రశేఖర్,శివరాజ్, గోపాల్,మ్యాజిక్‌బస్సు సిబ్బంది, లైఫ్ స్కిల్ ఎడ్యుకేటర్ మహేందర్, అకాడమిక్ ఎడ్యుకేటర్ వేణుగోపాల్ మ్యాజిక్‌బస్ బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ హరిలాల్ మాట్లాడుతూ, క్రీడలతో ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉంటూ, చదువులో చక్కటి ప్రతిభ చూపించడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. క్రీడలను నిర్వహించడానికి అవకాశం ఇచ్చినటువంటి ఉపాధ్యాయ బృందము, మ్యాజిక్ బస్సు సిబ్బంది కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అధిక సాంద్రతలో యాంత్రీకరణతో పత్తి విత్తుకోవచ్చు



మాట్లాడుతున్న శాస్త్రవేత్త సుధారాణి

**పెద్దేముల్, నవంబరు 11, ప్రభాతవార్త:** అధిక సాంద్రతలో యాంత్రికరణతో పత్తి విత్తుకోవచ్చని, దీని వల్ల విత్తనాలు సరైన లోతులో విత్తడం వలన మొలక మంచిగా వస్తుందని ప్రదాన శాస్త్రవేత్త సుధారాణి అన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్రం వవసాయ విశ్వవిద్యాలయం,వ్యవసాయ పరిశోధన స్థానం ఏరువాక కేంద్రతాండూరు అధ్వర్యంలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాటన్ రిసెర్చ్ ప్రత్యేక ప్రాజెక్టులో భాగంగా సోమవారం పెద్దేముల్ మండలంలోని ఇందూరు రైతువేదికలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తిసాగుపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్బంగా సుధారాణి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పత్తి దిగుబడి నిలకడగా ఉందని, దీనిని పెంచవలసిన అవసరం ఎంతైన ఉందనిఅన్నారు. అధిక సాంద్రత పద్దతి సాగుకు తేలికపాటి నేలలు చాల అనుకూలమని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త రాజేశ్వర్‌రెడ్డి, ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ లక్ష్మన్, శాస్త్రవేత్త యమున, ఏడిఏ రుద్రమూర్తి, మండల వ్యవసాయ అధికారి కొమురయ్య, ఆర్ఏసి మెంబర్ నారాయణ, రైతులులు పాల్గొన్నారు.

## దర్గాలో ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 11** : రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలంలోని నాగులపల్లి రహదారిలో ఉన్న సయ్యద్ అక్బరుద్దీన్ షా ఖాద్రీ దర్గాలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇందులో భాగంగా ఫరూఖ్‌నగర్‌లోని జామా మజీదు నుండి ర్యాలీగా గంధాన్ని తీసుకువెళ్లి అక్బరుద్దీన్ షాదర్గాలోపూలతో, ఛాదర్‌తో అలంకరించి,ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ నుండి మతపెద్దలు, స్థానిక నాయకులు బాబర్ అలీఖాన్, జమృద్ ఖాన్, ఇబ్రహీం, సర్వర్ పాష, అలీంసకీబ్, జాఫర్, యాకుబ్, పిల్లి శేఖర్, గంగాధర్, ఇలియాజ్, మోయిజ్, రహీం, ముజాఫర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



పోటీల ప్రారంభం అనంతరం విద్యార్థులతో ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, నవంబరు 11** : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాణించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆకాంక్షించారు. సోమవారంఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనం గురుకుల పాఠశాలలో 10వ జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్ 24-25 పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇందులో భాగంగా నిర్వహించే ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్, టెన్నిస్, క్యారమ్, చెస్, హ్యాండ్ బాల్, వంటి ఈ పోటీల్లో 1125 మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతోకూడిన విద్యను అభ్యసించి చదివిన పాఠశాలకు, తలిదండ్రులకు మంచిపేరు తేవాలని సూచించారు. ఇక్కడ జరుగుతున్న పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ విద్యుల్లత, ఎంఈవో మనోహర్, కాంగ్రెస్ పార్టీ ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్ నాయకులు మహ్మద్ అలీఖాన్ బాబర్, బాల్‌రాజ్ గౌడ్, పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా బంద్

**మేడ్చల్, నవంబర్ 11. ప్రభాతవార్త** : గుండ్లపోచంపల్లి మున్సిపల్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నేడు కరంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ గుండ్లపోచంపల్లి ఏఈ విజయ్ కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నాడు. సబ్‌స్టేషన్ పరిధిలోని నైబర్‌హుడ్ ఫీడర్‌లో మరమ్మత్తులు చేపడుతున్నందున మున్సిపాలిటీలోని లక్ష్మీ నగర్, మైని నగర్, ట్రిడెంట్ అమార్ట్‌మెంట్స్, ఊర్జిత విల్లాస్, నైబర్‌హుడ్ విల్లాస్, ఎజిసైట్ ప్రాంతాల్లో నేడు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కరంట్ సరఫరా ఉండదని తెలిపారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరాడు. మేడ్చల్‌లో...మేడ్చల్ పట్టణ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని కంట్రీ క్లబ్ ఫీడర్ పరిధిలో నేడు కరంట్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ ఓ ప్రకటనలో పేర్కొన్నాడు. కంట్రీ క్లబ్ ఫీడర్ పరిధిలో వైర్లకు తాకుతున్న చెట్ల కొమ్మలు తీసివేస్తున్న సందర్బంగా పట్టణంలోని సాయిబాబ నగర్, ఏయిర్‌ఫోర్స్ కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, స్టేషన్ రోడ్డు, సరస్వతి నగర్, సత్య నగర్, గిర్మాపూర్ రోడ్డు, మెట్రో లైన్ మార్క్ ప్రాంతాల్లో నేడు ఉదయం 11 గంటల నుండి మద్యాహ్నం 3 గంటల వరకు కరంట్ సరఫరా ఉండదని, అందుకు వినియోగదారులు సహకరించాలని కోరాడు.

## బిజెపి నేత కేశవరెడ్డికి నివాళి



బిజెపి నేత కేశవరెడ్డికి నివాళులర్పిస్తున్న ఆ పార్టీ నేతలు

**మేడ్చల్, నవంబర్ 11. ప్రభాతవార్త** : బిజెపి రాష్ట్ర నాయకుడు కేశవరెడ్డి ప్రథమ వర్ధంతి సందర్బంగా ఆయనకు బిజెపి, వివిదపార్టీల నేతలు నివాళులర్పించారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లిలో గల ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన వర్ధంతిలో నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, రాష్ట్రనాయకులు నందారెడ్డి,మల్లారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ మోహన్‌రెడ్డి,జిల్లాఉపాధ్యక్షుడు జగన్‌గౌడ్, నాయకులులక్ష్మారెడ్డి, రాఘవరెడ్డి,సాయినాథ్‌రెడ్డి, వివిధ పార్టీల నేతలు కొండల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వీరభద్రారెడ్డి, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేక దాడులు

**కొడంగల్,నవంబరు 11ప్రభాతవార్త** : గతంలో ఎన్నడూ లేని విధంగా కొడంగల్‌లో జరుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ దాడులను ప్రోత్సహిస్తున్నదని యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు,నాయకులు రెడ్డి శ్రీనివాస్,టీపీసీసీ ప్రతినిది ఎండీ.యుసుఫ్ తదితరులు ఆరోపించారు.

సోమవారం వారు స్దానిక అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు ఫార్మ కంపెనీల ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్ళిన జిల్లా కలెక్టర్,కడా అధికారిపై దాడులను వారు తీవ్రంగా ఖండించారు.ఫార్మా కంపెనీ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్ళిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,కడా అధికారి వెంకట్‌రెడ్డిలపై జరిగిన దాడుల వెనుక బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రోత్సహం ఉందని ఆరోపించారు.గత 10 సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ పార్టీ కొడంగల్ అభివృద్ధిని పట్టించుకోలేదని,ప్రస్తుతం సీఎం రేవంత్‌రెడ్డి రూ.5వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తుంటే ఎక్కడ తమ ఉనికి కోల్పోతామోనని అక్కసుతో అమాయకులపై ప్రజలను ఉసిగొల్పుతున్నారని దాడులకు పాల్పడుతున్నారని విమరి శ్ంచారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ డైరెక్షన్‌లో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అడుతున్న డ్రామాలు అంటూ ద్వజమెత్తారు. కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ కౌరన్సిలర్ శంకర్‌నాయక్, దాము, అర్గె ఓంప్రకాష్ పాల్గొన్నారు.